TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 సంచిక: 37 | 29-6-2025 ఆదివారం | పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.





## నా దేశం ఎంతో గొప్పది

అంతరిక్షం నుంచి ఘనంగా కనిపిస్తోంది

రోజుకు 16సార్లు సూర్యోదయాలు, సూర్యాస్తమయాలు చూస్తున్నాం

ఐఎస్ఎస్ నుంచి శుభాన్షు శుక్లా

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ప్రధాని

మీరెంత దూరంగా ఉన్నా మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు: మోదీ

2 లో

# అభివృద్ధి దైవకార్యం

## కంచ గచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం

నాలెడ్జ్ పార్క్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ తరహాలో అక్కడ ఐదు లక్షల ఉద్యోగావకాశాలు కల్పిస్తాం

తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ సర్కారుది వివక్షే

8 మంది ఎంపీలను గెలిపిస్తే ఏమిచ్చారు?

కిషన్‌జీ గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పండి

నాగార్జున హీరోలా 2 ఎకరాలిచ్చారు.. ఎన్ కన్వెన్షన్ తొలగించినా మంచి కార్యక్రమాన్ని గుర్తించారు

నేను చదివే రోజుల్లో పీజేఆర్ ఇల్లు జనతా గ్యారేజీ

ఆయన అడ్డుకోకుంటే హైటెక్ సిటీ తరలిపోయేది

నగరానికి కృష్ణా జలాలు ఆయన పోరాట ఫలితమే

పీజేఆర్ వంతెన ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి



మిగతా 2లో...

# మోదీకి ధర్మ చక్రవర్తి బిరుదు ప్రదానం

న్యూఢిల్లీ: (సందేశం టైమ్స్) జూన్ 28: జైన సన్యాసి ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహరాజ్ శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి 'ధర్మ చక్రవర్తి' బిరుదును శనివారంనాడు ప్రదానం చేశారు. ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్‌కు ఏడాది పొడవునా నిర్వహించే జాతీయ నివాళికి నాంది పలుకుతూ ఈ శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. జైన నేత ఆధ్యాత్మిక, పండిత వారసత్వాన్ని స్మరించుకునేందుకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఢిల్లీలోని భగవాన్ మహావీర్ అహింసా భారత్ ట్రస్టు సహకారంతో ఈ శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.ధర్మ చక్రవరి బిరుదును ప్రధాని స్వీకరిస్తూ, తనను తాను ఈ బిరుదుకు అర్హుడనని భావించడం లేదని, అయితే సాధువుల నుంచి ఏది స్వీకరించినా దానిని ప్రసాదంగా స్వీకరించాలనేది మన సంస్కృతి అని చెప్పారు. ఈ ప్రసాదాన్ని తాను వినయంగా స్వీకరిస్తూ తల్లి భారతికి అంకితమిస్తున్నానని అన్నారు.ఆచార్య విద్యానంద్ జీ 1987 జూన్ 28న 'ఆచార్య' బిరుదును అందుకున్నారని ప్రధాని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఇది కేవలం గౌరవం కాదని, జైన సంస్కృతిని సంయమనం, కరుణతో అనుసంధానించే పవిత్ర ధార అని అన్నారు. క్రమశిక్షణ, సన్యాసి జీవితాన్ని గుర్తుచేసే వేడుకలు ఇవని పేర్కొంటూ ఆచార్యకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్ స్మారక పోస్టల్ స్టాంపును ప్రధానమంత్రి మోదీ, కేంద్ర సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ విడుదల చేశారు. దీనికి ముందు 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్' పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మోదీ, షెకావత్ సందర్శించారు. ఆచార్య ఆధ్యాత్మిక ప్రయాణంలోని కీలక ఘట్టాలను గుర్తు చేసే కుడ్యచిత్రాలను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు.




# ప్రాజెక్టులపై బీఆర్ఎస్ నిర్లక్ష్యం



పదేళ్ల పాలనలో నిర్వహణను గాలికొదిలేసింది

జూరాల రోప్‌లు తెగిపోయే ప్రమాదం ఉందని నాడు అధికారులు చెప్పినా పట్టించుకోలేదు

ప్రాజెక్టు గేట్లకు కొత్త రోప్‌లు వేయిస్తున్నాం

కొత్తగా మరో గ్యాంటీ క్రేన్ మంజూరు: ఉత్తమ్

జూరాల దిగువన రూ.100 కోట్లతో వంతెన నిర్మిస్తామని వెల్లడి

మహబూబ్‌నగర్, (సందేశం టైమ్స్) జూన్ 28: "బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం ప్రదర్శించింది. ప్రాజెక్టుల నిర్వహణను తుంగలో తొక్కింది. ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం మంచి ప్రాజెక్టు (జూరాల) కూలిపోవాలని భావిస్తోంది" అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో శనివారం పర్యటించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ముందుగా ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజీలను పరిశీలించారు. ఆ తర్వాత జూరాల వద్ద రోప్‌లు, గ్యాంటీ క్రేన్ పరిస్థితిని పరిశీలించి గద్వాల కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడారు. జూరాల ప్రాజెక్టు అధికారులు

మిగతా 2లో...

# దేశ ఆర్థిక వృద్ధిలో పీవీ పాత్ర కీలకం

న్యూఢిల్లీ/ హైదరాబాద్/ రాంగోపాల్‌పేట్/ భీమదేవరపల్లి,(సందేశం టైమ్స్) జూన్ 28: మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా పలువురు నేతలు ఆయనకు నివాళు లర్పించారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పీవీ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో ఉన్న పీవీ ఘాట్ వద్ద ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పీవీ అభిమానులు పుష్పాంజలి ఘటించారు. అలాగే గాంధీభవన్‌లో, శాసనసభ లాబీలో, పీవీ పుట్టిన ఊరు వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లి, స్వగ్రామం భీమదేవరపల్లి మం డలం వంగరలో పీవీ జయంతిని ఘనంగా నిర్వహించారు. నరసింహారావు దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. దేశ ఆర్థిక వృద్ధిలో నరసింహారావు పాత్ర కీలకమైనదని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. ఆర్థిక,




రాజకీయ పరివర్తన కీలకమైన దశలో ఉన్న దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించారని తెలిపారు. ఆయన సేవలను ఎక్స్ వేదికగా మోదీ గుర్తు చేసుకున్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన పీవీకి దేశం కృతజ్ఞతలు చెబుతోందని తెలిపారు.



మిగతా 2లో...

# గడువులోగా ప్రాజెక్టులు నిర్మించాలి: భట్టి

హైదరాబాద్, (సందేశం టైమ్స్) జూన్ 28:రాష్ట్రంలో సింగరేణి కాలరీస్ సంస్థ నిర్మించతలపెట్టిన పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్లకు నిర్ణీత గడువులోగా సంబంధిత శాఖల అనుమతులు తీసుకు ని నిర్మాణ పనులు ప్రారంభించాలని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సంస్థ యాజమాన్యాన్ని ఆదేశించారు. ప్రజాభవన్‌లో శనివారం పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. లోయర్ మానేరు డ్యామ్‌లో 300 మెగావాట్లు, మల్లన్నసాగర్‌లో 500 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల నిర్మాణానికి నీటిపారుదలశాఖ అనుమతులు వీలైనంత త్వరగా తీసుకోవాలని ఆదేశించారు.అయిదు జిల్లాల్లో నిర్మించతలపెట్టిన 500 మెగావాట్ల పవన

# నా దేశం ఎంతో గొప్పది

న్యూఢిల్లీ, జూన్ 28: ప్రధాని నరేంద్ర మోదీ శనివారం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో ఉన్న గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. 18 నిమిషాలపా టు సాగిన ఈ సంభాషణలో.. 'ఎలా ఉన్నారు? అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయి? ఐఎస్ఎస్లోకి వెళ్లగానే ఏమనిపించింది?' అని మోదీ శుక్లాను ఆరా తీశారు. తాను క్షేమంగా ఉన్నానని, ఐఎస్ఎస్ నుంచి చూసినప్పుడు భారత్ ఎంతో గొప్పగా, చాలా పెద్దగా కనిపించిందని శుక్లా చెప్పారు. మొదటిసారి బయటి నుంచి భూగోళాన్ని చూస్తే ఏ ఎల్లలూ లేవనిపించిందని, ఏకత్వ భావన కలిగిందని తెలిపారు. ఐఎసఎసలోకి అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుక్లా చరిత్ర సృష్టించారు. శుభాన్షుతోపాటు మరో ముగ్గురు వ్యోమగాములు ఈ నెల 25న అమెరికాలోని కెనడీ స్పేస్ సెంటర్ నుంచి స్పేస్ఎక్స్ వ్యోమనౌకలో ఐఎన్ఎస్‌కు వెళ్లారు. శుక్లా బృందం అక్కడ 14 రోజుల పాటు వివిధ అంశాలపై పరిశోధనలు చేయనుంది. 1984లో రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్ష యానం చేసిన రెండో భారతీయ వ్యోమగామి శుక్లా.

మోదీ, శుక్లా మధ్య సంభాషణ ఇలా..

మోదీ: మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మీరు మన జాతీయ పతాకాన్ని అంతరిక్షంలోకి తీసుకెళ్లిన క్షణం భారతీయులకు గర్వకారణం. ప్రతి భారతీయుడి ఉద్వేగం, అభిమానం, ఆశలకు ప్రతినిధిగా మీతో మాట్లాడుతున్నాను.

శుక్లా: అంతరిక్షంలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉంది. మీతో పాటు 140 కోట్ల మంది భారతీయుల శుభాకాంక్షలకు ధన్యవాదాలు. భూమి నుంచి అంతరిక్షానికి సాగిన 400 కిలోమీటర్ల ప్రయాణం నా ఒక్కడిదే కాదు. యావత్ దేశానిది. నేను వ్యోమగామిని అవుతానని చిన్నప్పుడు ఎప్పుడూ అనుకోలేదు. మీ నాయకత్వంలో దేశం కలలు నెరవేరడానికి ఎన్నో అవకాశాలు లభిస్తున్నాయి.

మోదీ: మీరెలా ఉన్నారు? అక్కడి పరిస్థితులు ఎలా ఉన్నాయి?

శుక్లా: నేను బావున్నాను. నాకిదో కొత్త అనుభవం. ఐఎన్ఎసలో గడిపేందుకు వీలుగా మేం ఏడాది పాటు శిక్షణ పొందాం. కానీ ఇక్కడికి వచ్చాక అంతా మారిపోయినట్లుంది. చిన్నపాటి విషయాలు కూడా పూర్తి భిన్నంగా ఉంటాయి. ఇక్కడ నిద్రపోవడం ఒక సవాల్. ఈ వాతావరణానికి అలవాటు పడడానికి కొంత సమయం పడుతుంది.

మోదీ: అక్కడ మీకెలాంటి అనుభూతి కలుగుతోంది?

శుక్లా: భారత్ ఎంతో గొప్పగా చాలా పెద్దగా కనిపించింది. నిజానికి మనం మ్యాప్‌లో చూసేదానికంటే చాలా చాలా పెద్దగా! ఇక మొదటిసారిగా బయటి నుంచి భూమిని చూసినప్పుడు రాష్ట్రాలు, దేశాలు, ఏ సరిహద్దులు లేవనిపించింది. ఏకత్వ భావన కలిగింది. పైనుంచి చూసినప్పుడు భిన్నత్వంలో ఏకత్వమనే ఆదర్శం ఎంత అర్థవంతమైనదో తెలిసింది.

మోదీ: మీ ప్రయాణ విశేషాలు చెప్పండి!

శుక్లా: కాసేపటి క్రితం... నేను కిటికీ నుంచి బయటకు చూస్తుంటే.. మేం హవాయి మీద నుంచి వెళుతున్నాం. రోజుకు 16 సార్లు సూర్యోదయాలు, సూర్యాస్తమయాలు చూస్తున్నాం. మన దేశం ఎంతో వేగంగా ముందుకువెళుతోంది!

మోదీ: మీతో ఏ భారతీయ వంటకాలను తీసుకెళ్లారు? ఇతర దేశాలకు చెందిన తోటి వ్యోమగాములకు రుచి చూపించారా?

శుక్లా: మన గాజర్ కా హల్వా, మూంగ్ కా దాల్ హల్వా, మామిడిపళ్ల రసం తీసుకొచ్చాను. అందరం కలిసి తిన్నాం. వాళ్లకెంతో నచ్చాయి.

మోదీ: ఇవాళ, మీరు మన మాతృభూమికి దూరంగా ఉండొచ్చు. కానీ భారతీయుల హృదయాలకు చాలా దగ్గరగా ఉన్నారు. మీ పేరులో 'శుభ' ఉంది. మీ యాత్ర కొత్త శకానికి శుభారంభం'. భారత్ చేపట్టే మానవసహిత యాత్ర 'గగన్‌యాన్'కు తొలి అడుగు. మీ తోటి వ్యోమగాములకు కూడా శుభాకాంక్షలు.

శుక్లా: మీ ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు.

# ప్రాజెక్టులపై బీఆర్ఎస్ నిర్లక్ష్యం

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే గేట్ల రోప్‌లు తెగిపోయే ప్రమాదం ఉందని, గ్యాంటీ క్రేన్, ఇతర మరమ్మతులపై నిధుల కోసం నివేదిక అందించారని, కానీ అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత సమస్యకు గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. తాము కొత్త రోప్‌లు వేయిస్తున్నామని, రూ.3.5కోట్లతో కొత్తగా మరో గ్యాంటీ క్రేన్‌ను మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. గత ప్రభుత్వంలో ఎస్ఆర్ఎస్పీ నుంచి నాగార్జునసాగర్ వరకు అన్ని ప్రాజెక్టులు 20 నుంచి 25% నీటి సామర్థ్యాన్ని కోల్పోయాయని, పూడిక పేరుకుపోవడం వల్ల ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రాజెక్టుల్లో పూడిక తీసి నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు.అన్ని ప్రాజెక్టుల నిర్వహణ కోసం నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తామని చెప్పారు. ర్యాలంపాడు రిజర్వాయర్ నీటి లీకేజీలను అరికట్టేందుకు సెంట్రల్ వాటర్ కమిషన్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించామని, నివేదిక అందిన వెంటనే పనులు ప్రారంభించి ప్రస్తుతం 2 టీఎంసీల నీటి నిల్వను 4 టీఎంసీలకు పెంచుతామని తెలిపారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా అంచనాలను రూ.2753 కోట్లకు పెంచామని, డిసెంబరు నాటికి పెండింగ్ పనులన్నింటినీ పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలోని మల్లమ్మకుంట రిజర్వాయర్, మక్తల్, అలంపూర్, గద్వాల నియోజకవర్గాల్లో భూసేకరణను త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. రామన్‌పాడు రిజర్వాయర్ గేట్ల మరమ్మతులను కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు రాజకీయ కారణాలతో జూరాల ప్రాజెక్టు భద్రతపై ప్రజలు, రైతుల్లో భయాందోళనలను రేకెత్తిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నిర్మించిన జూరాల 2009లో 12 లక్షల క్యూసెక్కుల వరద వస్తే తట్టుకొని నిలబడిందని, ఇప్పుడు కూలిపోయే ప్రసక్తే లేదన్నారు. భీమా నది నుంచి ముందస్తుగా వరద రావడం వల్ల గేట్ల మరమ్మతులు ఆలస్యమయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఏ ప్రాజెక్టు కూడా కూలిపోదని, కానీ బీఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలోనే కుంగిపోయిందన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ.. జూరాలలో పూడికతీతకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

# గడువులోగా ప్రాజెక్టులు నిర్మించాలి: భట్టి

విద్యుత్తు ప్లాంట్ల డీపీఆర్‌ను జూలై నెలాఖరుకల్లా పూర్తి చేయాలన్నారు. రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని సూచించారు. ప్రాజెక్టుల పురోగతిని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కాగా, ఇటీవల ఓ ప్రమాదంలో సింగరేణి కార్మికుడు పెంద్రి రంజిత్ కుమా ర్ మృతి చెందగా అతడి కుటుంబానికి రూ.1.20 కోట్ల ప్రమాద బీమా చెక్కును ఉప ముఖ్యమంత్రి అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ డీజీఎం నీలాక్షి సింగ్, రీజినల్ మేనేజర్ సురేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి దైవకార్యం

హైదరాబాద్ సిటీ/రాయదుర్గం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): నాలెడ్జ్ పార్కును అభివృద్ధి చేస్తే 5 లక్షల ఉద్యోగాలు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌ను అభివృద్ధి చేస్తే పది లక్షల ఉద్యోగాలు వచ్చాయని, అదే తరహాలో కంచగచ్చిబౌలిని అభివృద్ధి చేయాలని తాను ప్రయత్నిస్తుంటే ప్రతిపక్షాలు కోర్టుల్లో పిటిషన్లు వేసి రాష్ట్ర యువత ఉద్యోగావకాశాలను అడ్డుకుంటున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. దేవతలు యజ్ఞాలు చేసినప్పుడు రాక్షసులు వచ్చి భగ్నం చేసే ప్రయత్నం చేశారని, అంతమాత్రాన యజ్ఞాలు ఆగలేదని, అలాగే ఎవరు అడ్డువడ్డా అవాంతరాలను అధిగమించి హైదరాబాద్‌ను గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. గచ్చిబౌలి చౌరస్తాలో రూ.182 కోట్లతో నిర్మించిన ఆరు లేన్ల పీజేఆర్ వంతెనను శనివారం మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభ లో రేవంత్ మాట్లాడారు. రాజకీయ అవకాశవాదంతో ప్రభుత్వ కార్యక్రమాలనడ్డుకునే వారిని క్షమించుకుంటు పోదామా? అని రాష్ట్ర ప్రజలను ప్రశ్నించారు. ప్రజలు తీర్పు ఇచ్చి తమకు ఐదేళ్లు పాలించే అవకాశం ఇచ్చారని, ప్రజలెన్నుకున్న ప్రభుత్వాన్ని పనులు చేయకుండా కోర్టులో లిటిగేషన్ వేసి ప్రతిపక్షాలు నగరాభివృద్ధిని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. నాలెడ్జ్ పార్క్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కి కొనసాగింపుగా గచ్చిబౌలి స్టేడి యం పక్కన 400 ఎకరాలు అభివృద్ధి చేస్తే మరో 5 లక్ష ల మందికి ఉద్యోగావకాశాలు కల్పించవచ్చని ఆశించామని తెలిపారు. అమెరికా, సింగపూర్, జపాన్, దక్షిణ కొరియాల్లో పర్యటించి దాదాపు రూ.2.25 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, సంస్థలను ప్రారంభించేందుకు ప్రయత్నిస్తే పానకంలో పుడకలా అడ్డుకుంటున్నారని చెప్పారు. తాత్కాలికమైన ఈ అవాంతరాలతో ప్రభు త్వం వెనక్కి తగ్గదని, చట్టసభల్లో, న్యాయస్థానాల్లో కొట్లాడి అక్కడే పెద్ద ఎత్తున ఐటీ కంపెనీలు ప్రారంభించి, లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు.తమ ప్రభుత్వ ప్రస్తుత ఎజెండా అభివృద్ధేనని, ఎన్నికలప్పుడు తప్ప రాజకీయాలు చేయదలచుకోలేదన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీ వాళ్లు ఏదో బాగు చేస్తారని నమ్మి ఆ పార్టీ నుంచి సగం మంది ఎంపీలను గెలిపిస్తే రాష్ట్రానికి మోదీ మొండి చేయి ఇచ్చారని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రానికి ఏం తెచ్చారో గుండెమీద చేయి వేసుకొని ఆలోచించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. "విపక్షాల పాలనలోని బెంగళూరు, చెన్నైలకు మెట్రో ప్రాజెక్టులిచ్చారు. ఏపీకి మెట్రో.. గుజారాత్ బుల్లెట్ రైలుకు 2లక్షల కోట్లు ఇచ్చారు. అహ్మదాబాద్‌కు సబర్మతి రివర్ ఫ్రంట్, ఢిల్లీకి యమునా రివర్ ఫ్రంట్, యుపీకిగంగా రివర్ ఫ్రంట్ ఇచ్చారు. తెలంగాణ మూసీ రివర్ ఫ్రంట్ అడిగితే ఇవ్వలేదు. మెట్రో రైల్ ఇవ్వలేదు. రీజనల్ రింగ్ రోడ్డు అటకెక్కింది. ఎందుకీ వివ క్ష?" అని కిషన్‌రెడ్డిని నిలదీశారు. "భేషజాలు లేకుండా నగరాభివృద్ధి కోసం బీజేపీ నేతల వెంట వస్తానని చెప్పా. 35 సార్లు ఢిల్లీకి వచ్చా. మోదీని, అమిత్‌షాను కలిశా. నేను కలవని కేంద్ర మంత్రి లేడు. చేయని విజ్ఞాపన లేదు. రేపు వస్తున్న అమిత్ షాకు ఎయిర్ పోర్టులో స్వాగతం పలికి మెట్రో, మూసీ రివర్ ఫ్రంట్, రీజనల్ రింగ్ రోడ్డు అడుగుతాం" అన్నారు. "ఈ 3 ఇస్తే హైదరాబాద్ ప్రపంచం తో పోటీ పడుతుం ది. న్యూయార్క్‌లోని వా ళ్లూ హైదరాబాద్‌కొ చ్చి నివసిస్తాం, ఫ్యూచర్ సిటీ లో వ్యాపారం చేసుకుంటామంటామనేలా హైదరాబాద్ తయారవుతుం ది. హాలీవుడ్, బాలీవుడ్‌ను తీసుకువస్తాం. మీ వంతు సహకరించండి. మా వైపు లోపముంటే చెప్పండి, సరిదిద్దుకుంటాం. నివేదికల్లో లోపముందా? మేం కోరుతున్నది గొంతెమ్మ కోర్కెలా? చెప్పాలి" అని కేంద్రాన్ని కోరారు.

# ప్రియాంక జీ.. రేవంత్‌కు మొట్టికాయలు వేయాల్సిందే హరీశ్ రావు




హైదరాబాద్, (సందేశం టైమ్స్) జూన్ 28: ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హడావుడి చేశారని, ఇప్పుడు అది ఎక్కడికి పోయిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. శనివారం నాడు తెలంగాణ భవన్ లో నిరుద్యోగులు ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ మద్దుతు ఇవ్వాలని కోరారు. అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున యువతకు సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్షా 62 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు.

ప్రియాంక జీ.. సీఎంకు మొట్టికాయలు వేయాలి..

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రానికి వచ్చిన ప్రియాంక గాంధీ ఏడాదిలోపు అన్ని ఉద్యోగాల భర్తీకి మాటిస్తున్నానని చెప్పారనే విషయాన్ని హరీశ్ రావు గుర్తు చేశారు. అదేవిధంగా ఐదు అంశాలతో కూడిన యూత్ డిక్లరేషన్ ను ఆమె చేతుల మీదుగా విడుదల చేయించారని తెలిపారు. యువత ఉద్యోగాలు ఇస్తా అని చెప్పి బాధ్యత తీసుకున్న ప్రియాంక గాంధీ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. ఇరవై నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌పై ఎలాంటి ప్రకటన చేయడం లేదని.. ఈ విషయంలో గాంధీల కుటుంబ గౌరవం, పరువు పోతోందని ప్రియాంక, సీఎం రేవంత్‌కు రెండు మొట్టికాయలు వేసి అడగాలని సూచించారు. యూత్ డిక్లరేషన్‌లో ఐదు అంశాలు చెప్పారని.. అందులో ఏ ఒక్కటి అమలు కాలేదని ఆక్షేపించారు. అమరుల కుటుంబాలకు నెలకు రూ.25 వేల పెన్షన్, ఉద్యోగం అన్నారని.. అందుకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అధికారంలోకి వచ్చిన తొలి యేడులోని ఇస్తామని చెప్పి మోసం చేశారని ధ్వజమెత్తారు. యువతులకు స్కూటీలు ఇస్తామని చెప్పి.. దోఖా చేశారని ఆరోపించారు.

# రక్షణ శాఖతో తెలంగాణ సర్కార్ ఒప్పందం – కంటోన్మెంట్ భూములకు లైన్ క్లియర్




హైదరాబాద్ (సందేశం టైమ్స్) జూన్ 28: రక్షణ శాఖతో తెలంగాణ ప్రభుత్వం నేడు కీలక ఒప్పందం చేసుకుంది. జేబీఎస్ నుంచి శామీర్ పేట్, ప్యారడైజ్ నుంచి డైరీ ఫామ్ రోడ్ వరకు నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ల కోసం కంటోన్మెంట్ భూములు ఇవ్వడానికి రక్షణ శాఖ సిద్ధమైంది. రక్షణ శాఖ భూములు ఇచ్చినందుకు ప్రతిగా.. శామీర్ పేట్ లో భూములను తెలంగాణ సర్కార్ ఇవ్వనుంది. ఈ మేరకు నేడు రక్షణ శాఖతో ఎం ఓ యు చేసుకుంది తెలంగాణ ప్రభుత్వం. ఇరు శాఖలకు చెందిన సీనియర్ అధికారులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.. దీంతో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం 90 ఎకరాల భూములను కేంద్ర రక్షణ శాఖ ఇవ్వనుంది. రక్షణ శాఖ భూముల కారణంగా లేట్ అవుతున్న ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణ పనులు.. ఈ ఒప్పందం పూర్తయితే ఎలివేటెడ్ కారిడార్ పనులు మరింత స్పీడ్ కానున్నాయి. స్టేట్ హైవే- 1 పై జేబీఎస్ నుంచి శామీర్ పేట్ వరకు 22 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ తో పాటు నేషనల్ హైవే- 44 పై ప్యారడైజ్ నుంచి డైరీ ఫామ్ వరకు 5 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనుంది.

# దీర్ఘకాలిక విద్యుత్తు కొనుగోళ్లకు నో



అమరావతి,(సందేశం టైమ్స్) జూన్ 28: నేషనల్ హైడ్రో పవర్ కంపెనీలకు చెందిన జల విద్యుత్కేంద్రాల నుంచి దీర్ఘకాలిక విద్యుత్తు కొనుగోళ్లకు అనుమతి కోరుతూ డిస్కమ్‌లు చేసిన ప్రతిపాదనలను ఏపీఈఆర్‌సీ తిరస్కరించింది. విద్యుదుత్పత్తి ప్రారంభం కానందున కొనుగోళ్లకు అనుమతిని ఇవ్వలేమని స్పష్టం చేసింది. హిమాలయాల సమీపంలో పంప్డ్ స్టోరేజీ, జల విద్యుత్కేంద్రాలు ఏర్పాటు చేయడంవల్ల అంతర్రాష్ట్ర ట్రాన్స్‌మిషన్ చార్జీలు వర్తిస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు ఈఆర్‌సీ మెంబర్, చైర్మన్ పీవీఆర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# లుక్ తో లూటీ



## లుక్ యాప్‌తో ఆదాయం అంటూ ఎర
## చైన్ లింక్ పద్ధతిలో కోట్లు కొల్లగొట్టిన సైబర్ నేరగాళ్లు
## ఉమ్మడి అనంతపురంలో వేలాదిగా బాధితులు

అనంతపురం(సందేశం టైమ్స్) జూన్ 28: 'లుక్' అంటూ.. ఓ యాప్ అందుబాటులోకి వచ్చింది. తాము పంపే లింక్‌ను ఓపెన్ చేసి కొన్ని సెకన్లపాటు చూస్తే.. ఒక్కో లింక్‌కు రూ.15 ఇస్తామంటూ ఆశ రేపింది. ఇలా వేలల్లో సంపాదించుకోవచ్చు.. ఆ సొమ్ముని వారం వారం విత్‌డ్రా చేసుకోవచ్చు అంటూ నమ్మించింది. సెక్యూరిటీ డిపాజిట్ కడితే ప్రతి లెవెల్‌కూ మీ ఆదాయం భారీగా పెరుగుతుందని ఎర వేసింది. అంతే.. దేశవ్యాప్తంగా 30 లక్షల మంది అందులో చేరిపోయారు. భారీగా సొమ్ములు జమ చేశారు. అందరికీ నమ్మకం కుదిరాక.. యాప్ నిర్వాహకులు అందరి చెవుల్లోనూ పూలు పెట్టారు. ఇప్పటికే వసూలు చేసిన కోట్లాది రూపాయలతో మాయమయ్యారు. నిర్వాహకులు ఎవరో తెలీక బాధితులు లబోదిబోమంటున్నారు. లుక్ యాప్ మార్కెట్‌లోకి వచ్చిన కొత్తలో మొదటి నాలుగు రోజులు ఫ్రీగా ఎంట్రీ కల్పించారు. రోజుకు రూ.200 ఆదాయం చూపించారు. ఆ తర్వాత యాప్‌లో కొనసాగాలంటే సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలని షరతు పెట్టారు. లెవెల్ పెరిగే కొద్దీ ఆదాయం పెరుగుతుందని చెప్పారు. ఆ సొమ్మును యాప్ వ్యాలెట్ నుంచి తమ బ్యాంకు ఖాతాలకు మళ్లించుకునే వెసులుబాటు కల్పించారు. ఈ నెల 25లోగా చేరేవారికి సెక్యూరిటీ డిపాజిట్ తిరిగి ఇచ్చేస్తామని, చేర్పించే వారికి టీవీలు, ఫ్రిజ్‌లు, ఏసీలు, కార్లు.. చివరకు రూ.50 లక్షల విలువ చేసే ఇళ్లను కానుకగా ఇస్తామన్నారు. దీంతో చాలామంది ఎగబడ్డారు.

# క్షయ నిరోధానికి అందరూ కృషి చేయాలి

మద్దిపాడు,(సందేశం టైమ్స్) జూన్ 28: క్షయ వ్యాధిని నిరోధించటానికి కేంద్ర ప్రభుత్వం టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నదని జిల్లా టీబీ యూనిట్ అధికారి డాక్టర్ శ్రీవాణి పేర్కొన్నారు. మండలంలో ని ఘడియపూడి, గార్లపాడు గ్రామాల్లో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 సం వత్సరాలు దాటిన వ్యక్తులకు దుర్వసనాలు, పౌష్టికాహార లోపం వల్ల టీబీ వస్తుందన్నారు. వారం రోజులపాటు దగ్గుతో బాధపడే వారిని గుర్తించి వారికి కళ్లె పరీక్షలు చేయించాలని సి బ్బందికి సూచించారు. మొబైల్ ఎక్స్‌రే యూని ట్‌ను గ్రామానికి తీసుకువచ్చి వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ఆనంద్‌మోహన్ మా ట్లాడుతూ ఏఎన్‌ఎంలు ఇంటింటికి తిరిగి టీబీ నమూనాలు తీసుకుంటారని, ప్రజలు సహక రించాలని కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజ ర్ చంద్రమౌళి, డాక్టర్ అన్వేష్, లలితమ్మ, రజితకుమారి, బాలకోటయ్య, నాగరాజు, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జుత్తాడ హత్యల కేసులో ముద్దాయికి ఉరి

## పాత కక్షలతో 2021లో ఒకే కుటుంబంలో ఆరుగురి హత్య
## నాలుగేళ్ల విచారణ తర్వాత తుది తీర్పు





పెందుర్తి,(సందేశం టైమ్స్) జూన్ 28: విశాఖ జిల్లా పెందుర్తి మండలం జుత్తాడలో అత్యంత కిరాతకంగా ఆరుగురిని హత్య చేసిన ముద్దాయికి ఉరి శిక్ష విధిస్తూ విశాఖపట్నం నాలుగో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎం.నాగేశ్వరరావు తీర్పు చెప్పారు. నాలుగేళ్ల కిందట జరిగిన ఈ ఘటనలో 91 మంది సాక్షులను విచారించిన అనంతరం, నిందితుడిపై నేరం రుజువు కావడంతో తీర్పు వెలువరించారు. కేసు గురించి ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖజానారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెందుర్తి మండలం వాలిమెరక జుత్తాడలో 2021 ఏప్రిల్ 15న బత్తిన అప్పలరాజు (49) అదే గ్రామానికి చెందిన బమ్మిడి విజయ్‌కుమార్ కుటుంబంలోని ఆరుగురిని అత్యంత కిరాతకంగా కత్తితో పొడిచి హత్య చేశాడు. మృతుల్లో విజయ్‌కుమార్ భార్య ఉషారాణి (35), కుమార్తె ఊర్విష లిఖిత (ఆరు నెలలు), కుమారుడు ఉదయ్‌నందన్ (2), తండ్రి బమ్మిడి రమణ (63), మేనత్త నెక్కల అరుణ (57), అత్త రమాదేవి (62) ఉన్నారు. అనంతరం అప్పలరాజు డయల్ 100కు ఫోన్ చేసి, పోలీసులకు లొంగిపోయాడు. కొన్నేళ్ల క్రితం అప్పలరాజు ఇంటి సమీపంలోనే విజయ్‌కుమార్ కుటుంబం నివాసం ఉండేది. ఆ సమయంలో అప్పలరాజు కుమార్తె పట్ల విజయ్‌కుమార్ అసభ్యంగా ప్రవర్తించాడనే కారణంలో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణలు జరిగాయి. తర్వాత ఉపాధి రీత్యా విజయ్‌కుమార్ కుటుంబం విజయవాడ వెళ్లిపోయింది. ఒకరోజు విజయ్‌కుమార్ మినహా మిగిలిన కుటుంబసభ్యులు స్వగ్రామం జుత్తాడ వచ్చారు. అప్పటికే పగతో రగలిపోతున్న అప్పలరాజుకు ఈ విషయం తెలియడంతో 2021 ఏప్రిల్ 15వ తేదీ తెల్లవారుజామున ఇంటి ముందు కల్లాపు జల్లుతున్న విజయ్‌కుమార్ భార్యపై కత్తితో దాడి చేశాడు. %అనంతరం ఇంట్లోకి ప్రవేశించి, నిద్రిస్తున్న విజయకుమార్ తండ్రి, అత్త, మేనత్తలను నరికేశాడు. ఉలిక్కిపడి లేచి ఏడుస్తున్న ఆరునెలల పసిపాప, రెండేళ్ల బాబును కూడా చంపేశాడు. అనంతరం బయటికి వచ్చి స్థానికులను కత్తితో బెదిరించి పోలీసులకు తానే ఫోన్ చేసి లొంగిపోయాడు. విచారణలో ముద్దాయి అప్పలరాజులో ఎలాంటి పశ్చాత్తాపం కనిపించలేదని అప్పటి సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. నాలుగేళ్ల విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ముద్దాయి అప్పలరాజుకు న్యాయస్థానం ఉరి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

# రుచిగా.. శుచిగా...

♦ దొనకొండ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తింటున్న విద్యార్థులు
♦ ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం
♦ %ఇష్టంగా తింటున్న విద్యార్థులు
♦ హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు



దొనకొండ, (సందేశం టైమ్స్) జూన్ 28: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం అందించాలని టీడీపీ కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పాఠశాలలు పునఃప్రారంభం నాటికి అన్ని పాఠశాలలకు సన్నబియ్యాన్ని అధికారులు సరఫరా చేశారు. ఈ బియ్యం పక్కదారి పట్టకుండా ప్రతి బస్తాకు క్యూఆర్ కోడ్‌తో ట్యాగ్‌ను ఏర్పాటు చేసి 25 కేజీల బస్తాను పాఠశాలలకు సరఫరా చేశారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీ పరిధిలో 69 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో ప్రస్తుతం 4,227 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాలలు పునఃప్రారంభం నుంచి మధ్యాహ్న భోజనం సన్నబియ్యంతో తయారు చేయించి విద్యార్థులకు అందజేస్తున్నారు. విద్యార్థులు రుచికరంగా ఉందంటూ తృప్తిగా భోజనం చేస్తున్నారు. ఇంటి భోజనం లాగే ఉందని విద్యార్థులు ఆనందపడుతున్నారు. గతంలో లావు బియ్యంతో నిర్వహించే మధ్యాహ్న భోజనం తినలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీంతో కొంతమంది ఇళ్లకు వెళ్లి తినిరావటం, మరికొందరు క్యారేజీలు తెచ్చుకొని తినేవారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సన్నబియ్యంతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందిస్తుండటంపై తల్లిదండ్రులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజాప్రభుత్వానికి ఆశీస్సులు అందించండి

## శంకుస్థాపన చేస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా
## మంత్రి డాక్టర్ వీరాంజనేయస్వామి
## %సింగరాయకొండలో రూ.61 లక్షలతో నిర్మిస్తున్న అన్నా క్యాంటీన్‌కు కలెక్టర్‌తో కలిసి భూమిపూజ
## త్వరలో ఈనాం భూముల సమస్యకు పరిష్కారం



సింగరాయకొండ, (సందేశం టైమ్స్) జూన్ 28: రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న ప్రజాప్రభుత్వానికి ప్రజలు ఆశీస్సులు ఇవ్వాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చెప్పారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఎదురు రూ.61 లక్షలతో నిర్మిస్తున్న అన్నా క్యాంటీన్‌కు కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో కందుకూరు రోడ్డు సెంటర్‌లో అన్నాక్యాంటీన్ నిర్మాణాన్ని ప్రారంభించగా, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాని నిర్మాణాన్ని అర్ధంతరంగా నిలిపేసిందని తెలిపారు. ప్రస్తుతం అన్నాక్యాంటీన్ల డిజైన్ మారినందున ఆస్థలం సరిపోకపోవడంతో మార్చామన్నారు. కార్మికులు, పేదలు అధికంగా ఉండే ఇక్కడే తొలిప్రాధాన్యతగా క్యాంటీన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. క్యాంటీన్‌లో రూ.5 ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం పెడతారన్నారు. గుంతలమయంగా ఉన్న ట్రంకురోడ్డు నిర్మాణానికి మార్చి తరువాత బడ్జెట్‌లో నిధులు తీసుకొచ్చి పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. మండల ప్రజల ఎదుర్కొంటున్న ఈనాం భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం మంత్రుల ఉపసంఘం కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. మూలగుంటపాడు భూముల రిజిస్ట్రేషన్ సమస్యను కూడా త్వరలో పరిష్కరిస్తామని హామీఇచ్చారు. కలెక్టర్ అన్సారియా మాట్లాడుతూ మూడు నెలలలోపు అన్నా క్యాంటీన్ నిర్మాణం పూర్తవుతుందన్నారు. అనంతరం ఎస్సీ బాలుర వసతిగృహం ఆధునికీకరణ పనులను వారు పరిశీలించారు. అనంతరం వాడుకలో లేని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ పరిశీలనకు వెళ్లగా తాళాలు వేసి ఉండటంతో వినియోగంలోకి తీసుకొచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. తదనంతరం నిర్మాణంలో ఉన్న కూరగాయల మార్కెట్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మీప్రసన్న, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, సాంఘిక సంక్షేమశాఖ డీడీ లక్ష్మానాయక్, ఎంపీడీవో జయమణి, టీడీపీ మండల అధ్యక్షుడు సింగయ్య, నేతలు చీమకుర్తి కృష్ణ, సంధానీబాషా, సన్నెబోయిన శ్రీనివాసులు, కూనపరెడ్డి సుబ్బారావు, సుదర్శి చంటి, గాలి హరిబాబు, బ్రహ్మయ్య, గిరి, గుదే వెంకటేశ్వర్లు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# గొర్రెలు, మేకలకు నట్టల నివారణ వ్యాక్సిన్



ఆత్రేయపురం,(సందేశం టైమ్స్) జూన్ 28: జిల్లాలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ వ్యాక్సిన్ అందించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి కె.వెంకట్రావు పేర్కొన్నారు. ర్యాలిలో గొర్రెలు, మేకలకు వ్యాక్సిన్ అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం వర్షాకాలంలో గొర్రెలు, మేకలకు వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ నెల 26 నుంచి వచ్చే 10వ తేదీ వరకూ 15 రోజులపాటు దీన్ని నిర్వహిస్తున్నామన్నారు. ర్యాలి గ్రామంలో 250 గొర్రెలు, మేకలను గుర్తించి నట్టల నివారణ వ్యాక్సిన్ అందిస్తున్నామన్నారు. పశువుల ఆసుపత్రిలో మందుల సైతం సిద్ధంగా ఉన్నాయన్నారు.

# ఏరోస్పేస్ డిఫెన్స్ పరిశ్రమల హబ్‌గా ఏపీ

## లక్ష కోట్ల పెట్టుబడి లక్ష ఉద్యోగాలే లక్ష్యం
## ఉత్తర్వుల్లో పరిశ్రమల శాఖ వెల్లడి



అమరావతి,(సందేశం టైమ్స్) జూన్ 28: ఏరోస్పేస్-డిఫెన్స్ రంగంలో విస్తృత అవకాశాలను అందిపుచ్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. రాష్ట్రా న్ని గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ డిఫెన్స్ రిసెర్చ్ హబ్‌గా మార్చాలన్న నిర్ణయంతో ఈ రంగంలో విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతూ ఏరోస్పేస్-డిఫెన్స్ పాలసీ 2025-30ని విడుదల చేసింది. రూ. లక్ష కోట్లు పెట్టుబడుల సేకరణ.. లక్ష మందికి ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టం చేసింది. ఈ రంగంలో పెట్టే పెట్టుబడులపై 25 నుంచి 45 శాతం వరకూ రాయితీ ఇవ్వాలని, సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల జీతాల్లో నూ 10 శాతం భరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ విభాగాల్లో ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు రాష్ట్రాన్ని ఆరు క్లస్టర్లుగా విభజించింది. ఈ మేరకు రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏరోస్పేస్-డిఫెన్స్ పాలసీని అమలు చేయడం ద్వారా రాష్ట్రాన్ని గ్లోబల్ మా న్యుఫ్యాక్చరింగ్ అండ్ డిఫెన్స్ రిసెర్చ్ హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో ఉన్నామ ని పరిశ్రమల శాఖ పేర్కొంది. సింగిల్ విండో వి?ధానంలో పెట్టుబడులకు క్లియరెన్సులను ఇస్తామని వెల్లడించింది. డిఫెన్స్ రంగంలో కొత్త ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ వేదికగా మార్చేందుకు ఈ పాలసీ దోహదపడుతుందని ధీమా వ్యక్తం చేసింది.

# గ్రీన్ ఫీల్డ్ హైవే నుంచి పొలాలకు దారివ్వాలి



## పుట్లగట్లగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే సర్వీసు రోడ్డు వద్ద రాస్తారోకో

జంగారెడ్డిగూడెం,(సందేశం టైమ్స్) జూన్ 28: మండలంలోని పుట్లగట్లగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనులను రైతులు అడ్డుకున్నారు. రహదారిపై టెంట్ వేసి రాస్తారోకో నిర్వహించారు. హైవే రోడ్డు పనులు పూర్తయిన తర్వాత పొలాలకు వెళ్లే రహదారి నిర్మించి ఇస్తామని చెప్పిన అ?ధికా రులు ఇప్పుడు దారి మూసివేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతులు దుక్కి దున్ని వరినాట్లు వేసే సమయం కావడంతో పొలాల్లోకి వెళ్లడా నికి దారిలేక ఇబ్బందులు పడుతున్నట్లు మాజీ జడ్పీటీసీ, రైతు శీలం రామ చంద్రరావు, వైసీపీ మండల అధ్యక్షుడు, రైతు వామిశెట్టి హరిబాబు తెలిపారు. గత మూడేళ్లుగా జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులకు వినతులు సమర్పిస్తున్నా పట్టించుకోవడంలేదని వాపోయారు. వరద నీరు, కొంగలచెరువు నుంచి వచ్చే వరద నీరు వెళ్లే దారి కూడా మూసివేయడంతో పంటలను ముంచి వేస్తున్నాయని రైతులు తెలిపారు. ఎంపీ పుట్టా మహేశ్, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు. రైతుల రాస్తారోకో కారణంగా వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికు లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కార్యక్రమంలో రైతులు గొల్లపూడి శ్రీనివాసరావు, శీలం వెంకటరాజు, బొచ్చు శ్రీను, పళ్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు దానం చేసిన గోవులు అమ్మకానికి..



- ఆలనాపాలనా లేక పొల్లాల్లో ఉన్న గోవులు
- సంరక్షకుడి ముసుగులో చదలవాడ సర్పంచ్ అకృత్యాలు
- %అడ్డుకున్న దేవస్థానం ఈవో, టీడీపీ నేత, గ్రామస్థులు
- ప్రస్తుతం గోమాతలకు ఆంజనేయుడే దిక్కు...

నాగులుప్పలపాడు,(సందేశం టైమ్స్) జూన్ 28: దేశంలో గోమాతలను పూజించే సంస్కృతి మనది.. అవి అంటే ఎనలేని భక్తిభావం ఇమిడి ఉంది.. అలాంటి గోవులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా తమకు తోచిన రీతిలో కాపాడుతుంటారు. అలాంటిది, కాషాయం ధరించిన వ్యక్తి సాక్షాత్తు గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్ వాటిని అమ్మకానికి పెట్టి సొమ్ము చేసుకోవాలని ప్రయత్నించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాగులుప్పలపాడు మండలం చదలవాడలో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళితే... నిత్యం కాషాయి వస్త్రాలు ధరించి ఉండే చదలవాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ దానరి వరప్రసాదరావు కొన్నేళ్ల క్రితం చీర్వానుప్పలపాడురోడ్డులోని శ్రీఆంజనేయస్వామి దేవస్థానం వద్ద మఠంలో వృద్ధాశ్రమం నడుపుతుండేవాడు. అప్పట్లో దేవస్థానానికి పలువురు భక్తులు, దాతలు గోవులను దానంగా ఇచ్చారు. వాటి సంరక్షణకు అవసరమైన గడ్డి, తవుడు ఇతరత్రావి కూడా దాతలే సమకూర్చుకొంటూ వస్తున్నారు. గోవుల సంరక్షణకు భక్తుల సహకారంతో షెడ్లను కూడా నిర్మించారు. కొద్ది రోజుల క్రితం వృద్ధాశ్రమం మూతపడింది. మొత్తం 22 గోవులున్నాయి. ఇటీవల వాటిని చిలకలూరిపేటకు చెందిన కొందరు వ్యక్తులకు సర్పంచ్ అమ్మకానికి పెట్టారు. వాటిని లారీలలో ఎక్కించి తరలించే ప్రయత్నం చేస్తుండగా దేవస్థాన ఈవో అనిల్‌కుమార్, గ్రామ టీడీపీ నాయకులు బోయిడి బ్రహ్మరాజు, పలువురు గ్రామస్థులు అడ్డుకోవడంతో వ్యాపారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. దేవస్థానానికి దాతలు ఇచ్చిన గోవులను అమ్ముకోవడం మంచి పద్ధతి కాదని సర్పంచ్‌ను ఈవో అనిల్ హెచ్చరించారు. దీంతో సర్పంచ్ గోవుల సంరక్షణ బాధ్యత తాను తీసుకోనని, వాటి కోసం నిర్మించిన షెడ్లలోని ఫ్యాన్లు, ఇతర సామన్లను తొలగించారు. ఇన్నాళ్లు గోవుల సంరక్షణ చూసింది తానేనని, వాటిపై హక్కు తనకే ఉందని తనను అమ్ముకోనివ్వకుండా అడ్డుకొంటున్నారని రెండు రోజుల అనంతరం ఈవోపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు కూడా వెనకాడలేదు. ఆ విషయం ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ పరిధిలో తేల్చుకోవాలని పోలీసులు సలహా ఇవ్వడంతో గోవుల ఆలనాపాలనాను వదిలేశారు. వాటి దుస్థితికి చలించిన గ్రామానికి చెందిన ఓ రైతు వాటి సంరక్షణను చూస్తున్నారు. దాంతో సర్పంచ్ తీరుపై గ్రామస్థులు మండిపడుతున్నారు.

# కోకో గింజలు కొనుగోలు చేయాలి

## విజయరాయిలో ఆందోళన చేస్తున్న కోకో రైతులు




పెదవేగి, (సందేశం టైమ్స్) జూన్ 28: రైతుల దగ్గర నిల్వ ఉన్న కోకో గింజలను పూర్తిగా కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని కోకో రైతు సంఘం విజ్ఞప్తి చేసింది. అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా కోకో గింజలకు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. విజయరాయిలో కోకో రైతులు సమావేశమై కోకో గింజల కొనుగోలుపై నిరసన వ్యక్తంచేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కోకో గింజల కొనుగోలు కంపెనీలు రైతుల దగ్గర నుంచి గింజలను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకుండా ఇబ్బం దులకు గురి చేస్తున్నాయన్నారు. రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తులు తీసు కోవడంలేదని, వచ్చేనెల 15 వరకు ప్రభుత్వం అందిస్తున్న రూ.50 ప్రోత్సాహ కంతో కిలో రూ.500 చెల్లించి కొనుగోలు చేసేలా ఆయా సంస్థలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అనంతరం పెదవేగి పామాయిల్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆయిల్‌పామ్ రైతులు చేస్తున్న పోరాటానికి కోకో రైతు సంఘం తరపున సంఘీ భావం తెలిపారు. పామాయిల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోవాలని సంఘం విజ్ఞప్తి చేసింది. కోకో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లు రామకృష్ణ, విజయరాయి ప్రాంతీయ కొబ్బరి రైతుల సంఘం నాయకుడు పాలడుగు నరసింహారావు, రైతులు గుదిబండి వీరారెడ్డి, కోనేరు సతీష్‌బాబు, రాపర్ల తేజకృష్ణ, ఆలపాటి వాసు, వై.శ్రీనివాసరావు, బొప్పన మునీశ్వరరావు, బింగి శ్రీను, పావులూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ వార్




మచిలీపట్నం(సందేశం టైమ్స్) జూన్ 28 :జడ్పీ చైర్‌పర్సన్, సీఈవో విభేదాల నడుమ ఈనెల 9న 104 మంది ఉద్యోగుల బదిలీలు జరిగాయి. వీరిలో ఎంపీడీవోలు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఇతర విభాగాల ఉద్యోగులు ఉన్నారు. బదిలీలు జరిగినా, వారిలో చాలామంది ఇంతవరకు రిలీవ్ కాలేదు. కౌన్సెలింగ్‌కు ముందే కొంతమంది ఉద్యోగులకు పదోన్నతి ఇచ్చి కీలక ప్రాంతాలకు బదిలీ చేయటం కూడా వివాదాస్పదంగా మారింది. బజిల్లా పరిషత యాజమాన్యంలో పనిచేసే ఉద్యోగులకు ఈ నెల 9న బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. బదిలీ కోరుకున్న ఉద్యోగులు.. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు తెచ్చుకున్నారు. శాసనసభ్యులు కొంతమంది ఉద్యోగులను తమ నియోజకవర్గంలో వద్దని కూడా లేఖలు ఇచ్చారు. వీటిలో మండల పరిషతలలో పనిచేసే ఎంపీడీవోలు, ఏవోలు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు ఉన్నారు. ప్రజాప్రతినిధులు వద్దని సిఫార్సు చేసిన ఉద్యోగులను వేరే నియోజకవర్గాలకు బదిలీ చేసి, ఖాళీ అయిన స్థానాల్లో ప్రజాప్రతినిధులు సిఫార్సు చేసిన వారిని నియమించలేదు. జడ్పీ అధికారుల చిత్తానుసారం వేరే ఉద్యోగులను మండలాలకు బదిలీ చేశారు. దీంతో ఈ బదిలీల జాబితాను పరిశీలించిన ఎమ్మెల్యేలు, మంత్రులు తాము సూచించిన వారిని కాకుండా వేరే ఉద్యోగులను బదిలీ చేయటంతో అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో బదిలీ అయిన ఉద్యోగులు వారికి కేటాయించిన మండలాల్లో చేరేందుకు అవకాశం లేకుండాపోయింది. 18 రోజులుగా ఉద్యోగులు తాము ఎక్కడ విధులు నిర్వహించాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.ఇష్టానుసారంగా బదిలీలు చేస్తే ఉత్తర్వులపై సంతకం పెట్టేది లేదని కౌన్సెలింగ్ జరిగే సమయంలోనే చైర్‌పర్సన్ ఉప్పాల హారిక చెప్పారు. అయినప్పటికీ జడ్పీ సీఈవో బదిలీల ప్రక్రియ నిర్వహించారు. ఈ బదిలీల అనంతరం పంచాయతీరాజ్ విభాగ కమిషనర్ ఆగిరిపల్లి మండలం పర్యటనకు రాగా, అక్కడకు వెళ్లిన జడ్పీ సీఈవో అన్ని విషయాలను ఆయనకు వివరించారు. చైర్‌పర్సన్ సంతకం లేకున్నా.. ఆ ఫైలును తనకు పంపాలని కమిషనర్ చెప్పినట్లు ఉద్యోగులు గుసగుసలాడుకుంటున్నారు.ఇసుకకు సంబంధించిన వివరాలు సక్రమంగా చూపకపోవడం, ఇతరత్రా ఆరోపణలపై కంచికచర్ల మండల పరిషత కార్యాలయంలో పనిచేస్తున్న ఏవోను గతంలో సస్పెండ్ చేశారు. చాట్రాయి మండల పరిషత కార్యాలయంలో ఏవోగా పనిచేసే అధికారి ఒక్కరోజు ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఉండి మండల పరిషత నిధులు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలు డ్రా చేశాడు.

# సైనేడ్‌తో హత్యలు..
## విజయవాడ కోర్టు సంచలన తీర్పు



విజయవాడ:(సందేశం టైమ్స్) జూన్ 28: సైనేడ్ ఉపయోగించి పది హత్యలు చేసిన నిందితులకు జీవిత కారాగార శిక్ష, జరిమానాలను విజయవాడ న్యాయస్థానం విధించింది. 2019వ సంవత్సరంలో ఏలూరులో కాటి నాగరాజు అనుమానాస్పద మృతిపై 174 సీఆర్‌పీసీ కేసు నమోదైంది. అప్పటి ఏలూరు డీఎస్పీ దిలీప్ కిరణ్, ఏలూరు రూరల్ సీఐ అనుసూరి శ్రీనివాసరావులు ఈ కేసు దర్యాప్తు జరిపారు. నాగరాజుని సైనేడ్ ఉపయోగించి హత్య చేశారని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఏలూరుకు చెందిన వెల్లంకి సింహాద్రిని, విజయవాడకు చెందిన షేక్ అమీనుల్లా బాబులను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లో భాస్కర్‌ని కూడా సైనేడ్ ఇచ్చి చంపినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ విచారణలో మరో ఏడుగురిని కూడా సైనేడ్ ఇచ్చి హతమార్చినట్లు పోలీసుల విచారణలో తేలింది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006